# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 363 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 21-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& **చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# రేఖాగుప్తా అనే నేను

### ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్‌డి పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటి సీఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. -మిగతా 2 లో



# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఎపీకి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్నిసర్వనాశనం చేశారు
- బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,**
ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. -మిగతా 2 లో



# ఎన్నిక ఏదైనా విజయం మనదే

- ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ నేతలకు బీజెపీ మధ్యాహ్న విందు

**న్యూఢిల్లీ,**
ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. -మిగతా 2 లో



# కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆర్

- దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,**
కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రె అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. -మిగతా 2 లో

# సీఎం రేవంత్ మొద్దు నిద్ర వీడాలి

### మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- మీతో కాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,**
కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. -మిగతా 2 లో



# యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలు

- కలసి పోరాడుదామని భట్టి పిలుపు

**తిరువనంతపురం,**
యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. -మిగతా 2 లో

# పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం

- ఢిల్లీ సీఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన
- హిమాలయాలకు వెళుతున్నారా అంటూ...సెటైర్లు
- నవ్వులు పూయించిన మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,**
దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్చ్య పోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా -మిగతా 2 లో



# స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సీఎంకు ఆహ్వానం

- ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

**హైదరాబాద్,**
యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. -మిగతా 2 లో

# రేఖాగుప్తా అనే నేను

(మొదటి తరువాయి)

లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

(మొదటి తరువాయి)

కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, డిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు.

# సీఎం రేవంత్ మొద్దు నిద్ర వీడాలి

(మొదటి తరువాయి)

పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

## పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం

(మొదటి తరువాయి)

జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రా ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోడీ పలకరించడం.. దానికి నవ్వుతూ పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చిన వీడియో వైరల్‌గా మారిపోయింది..అయితే, సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు ఆ వీడియోను షేర్ చేస్తూ.. అది పవన్ రేంజ్.. ప్రధాని మోడీ.. పవన్ కళ్యాణ్‌కు ఇచ్చే గౌరవం అంటూ కామెంట్లు పెడుతున్నారు..

## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆర్

(మొదటి తరువాయి)

చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడాని కి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పా రని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేందప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చుడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

# ఎన్నిక ఏదైనా విజయం మనదే

(మొదటి తరువాయి)

అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏదైనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి.. రాజధాని అమరావతి పనులు స్థితిగతులను మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి అన్ని విధాలా తోడ్పాటు ఉంటుందని చెప్పగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు చెప్పినట్లు సమాచారం. ఓవైపు ఏపీలో కూటమి నేతల మధ్య విబేధాలు ఉన్నాయంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికగా ఈ విమర్శలకు ప్రధాని మోదీ చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. వేదికపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇద్దరితో చమత్కరించిన మోదీ మిగతా ఎన్డీయే నేతలతో పోలిస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో కూటమి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవనే విషయం స్పష్టమైంది.

# యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

(మొదటి తరువాయి)

విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

(మొదటి తరువాయి)

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

## తెలుగు పంచాంగం 21/2/2025,శుక్రవారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:43
సూర్యాస్తమయం: సాయంత్రం 6:16
తిథి:
కృష్ణ పక్ష అష్టమి
ప్రారంభం: ఫిబ్రవరి 20 ఉదయం 9:58
ముగింపు: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 11:58
కృష్ణ పక్ష నవమి
ప్రారంభం: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 11:58
ముగింపు: ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 1:19
నక్షత్రం:
అనూరాధ
ప్రారంభం: ఫిబ్రవరి 20 మధ్యాహ్నం 1:30
ముగింపు: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 3:53
జ్యేష్ఠ
ప్రారంభం: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 3:53
ముగింపు: ఫిబ్రవరి 22 సాయంత్రం 5:40
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:06 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 11:03 నుండి మధ్యాహ్నం 12:29 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:49 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:01 నుండి 9:47 వరకు, మధ్యాహ్నం 12:52 నుండి 1:38 వరకు
వర్జ్యం: రాత్రి 9:54 నుండి 11:37 వరకు

# రేఖ గుప్తా విజయయాత్ర – కార్పొరేటర్ నుంచి సీఎం వరకు



**ఢిల్లీ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేఖా గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియమితులైన సందర్భంగా రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ మాట్లాడుతూ, "రాజకీయ అనుభవం లేకపోయినా, ప్రజాసేవే తన బలంగా నిలిపుకున్న రేఖా గుప్తా, ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా కూడా పని చేయని రేఖా గుప్తా, విద్యార్థి దశలోనే ఎబివిపి ద్వారా రాజకీయ ప్రవేశం చేసి, బీజేపీలో కీలక నేతగా ఎదిగారు. పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్-బి కార్పొరేటర్‌గా విజయాలు సాధించి, ప్రజల నమ్మకాన్ని పొందారు. 2015, 2020లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడినా, 2025లో 29,000 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రేఖా గుప్తా, పదవులకతీతంగా ప్రజల్లో ఉండే నాయకురాలిగా గుర్తింపు పొందారు. ప్రజాసేవ పట్ల ఆమె నిబద్ధత, పార్టీపై ఉన్న విశ్వాసమే ఆమెను ముఖ్యమంత్రి స్థాయికి తీసుకువచ్చాయి. కార్పొరేటర్‌గా మొదలైన ప్రయాణం, ముఖ్యమంత్రిగా నిలిచిన ఘనత" అని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ఈటెల మల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు పురుషోత్తం రెడ్డి కూతురు వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డికి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి తో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తి గత సహాయకుడు పురుషోత్తం రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో ముఖ్య మంత్రి తో కలసి పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి

## ఎండబట్లలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఎండబట్ల, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎండబట్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, "శివాజీ అనుక్షణం హిందుత్వం, ధర్మం, న్యాయం కోసం పోరాటం చేసిన వ్యక్తిగా చిరస్మరణీయంగా నిలిచిపోయారు" అని పేర్కొన్నారు.
తల్లి జిజియాబాయ్ నేర్పిన ధర్మం, నీతి, స్త్రీల పట్ల గౌరవం, దేశ రక్షణ గురించి శివాజీకి చిన్నతనం నుంచే బోధించడం జరిగిందని చెప్పారు. శివాజీ పూణే ప్రాంతాన్ని జయించి, 300 యుద్ధాలలో అపజయమెరుగకుండా జయించి మరాఠా సామ్రాట్ అయ్యారు. ఆయన కీర్తిని విశేషంగా ప్రశంసిస్తూ, అలాంటి మహోన్నత వ్యక్తి పేరు చెప్పగానే రోమాలు నిక్కబొడుచుకుంటాయని పేర్కొన్నారు.

## వెంకటేశ్వర హ్యాచరిస్ ఔదార్యం

-షాద్ నగర్ కళాశాల నిర్మాణానికి రూ. 25 లక్షల చెక్కు అందజేత
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేత..



**షాద్ నగర్, ఫిబ్రవరి 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు విద్యను అందించేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ కళాశాల నిర్మాణాన్ని చేపడుతున్న క్రమంలో దాతలు విరాళాలు పెద్ద ఎత్తున అందజేస్తున్నారు. పేద విద్యార్థులకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కళాశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. గురువారం వెంకటేశ్వర హ్యాచరిస్ యాజమాన్యం జనరల్ మేనేజర్ కేజీ ఆనంద్, ఫైనాన్షియల్ మేనేజర్ శ్రీనివాసరావులు ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు నూతన జూనియర్ కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి అల్వాల్ రెడ్డి రవికుమార్ లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# పేదింటి వివాహాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42 వేల రూపాయల ఆర్థిక సాయం





**కడ్తాల్, ఫిబ్రవరి 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర అందించారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అందించారు. గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి 21 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్,మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు,మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ ,బీఆర్ఎస్ నాయకులు శ్రీను, వార్డు మెంబర్ భీమన్, శంకర్ నాయక్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, మహేష్, దాసు ,కిషన్, శ్రీకాంత్ ,వెంకటేష్, శ్రీశైలం, కృష్ణ , రతన్ ,సక్రు ,వినోద్ , రవి ,నరేష్, నాగేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హిమాలయాలకు వెళుతున్నారా? పవన్‌తో మోదీ సరదా సంభాషణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఓ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరదాగా మాట్లాడుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం ఆహార్యాన్ని చూసిన మోదీ.. హిమాలయాలకు వెళుతున్నారా పవన్..? అని ప్రశ్నించారు. ఎన్డీయే నేతలంతా చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ తో లోన్ మేళ పై ఎంపీ డాక్టర్ మల్లురవి చర్చ



**ఢిల్లీ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశోక్ చంద్రను వారి కార్యాలయంలో కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫారం రాష్ట్ర కన్వీనర్ మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట, అల్లంపూర్, కల్వకుర్తి, కోల్లాపూర్, గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గాలలోని యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా "లోన్ మేళ" పై చర్చించారు. గ్రామీణ ప్రాంతాలలో యువత స్వయంగా ఉపాధి అవకాశాలు ఏర్పరుచుకోవాలని డాక్టర్ మల్లురవి సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ అశోక్ చంద్ర ఈ విషయంపై సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ మల్లురవి తెలిపారు.

# ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**– సీఎం రేవంత్ రెడ్డి**



ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా, ఉమ్మడి ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నందారం ప్రశాంత్, మహాసభ విద్యా కమిటీ చైర్మన్, అధ్యక్ష అభ్యర్థి మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వంగూరు సురేష్, చకిలం రమణయ్య తదితరులు ఉన్నారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్యవైశ్య ప్రముఖులు కలిసి మహాసభ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజాస్వామ్యయుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంఓ ఓ ఎస్ డి శేషాద్రిని ఆదేశించారు. ఆ ఎన్నికలు మిగతా సంఘాల ఎన్నికలకు ఆదర్శంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చట్ట రీత్యా తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. తన కల్వకుర్తి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ఆయన ఇంటి సమీపంలోని ప్రకృతి చికిత్సాలయంలో ఏర్పాటు చేయాలని, ఆ దారిని రోశయ్య మార్గం గా నామకరణం చేయాలని సీఎం ఆదేశించారు. సీఎం ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖుల్లో

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## బడంగ్‌పేట్ మున్సిపాలిటీ

# అభివృద్ధి ఎవరికీ పట్టదా?

**– సామాజిక కార్యకర్త నరేష్ దండు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులు వేగంగా జరిగే విషయం లేదు. మౌలిక సదుపాయాల లేమి, అధికారుల నిర్లక్ష్యం, చెత్తకుప్పలతో నిండిపోయిన రహదారులు, ప్రజలకు అందని కనీస సేవలతో బడంగ్‌పేట్ మున్సిపాలిటీ ఒక అస్తవ్యస్తమైన మురికిపాలిటీగా మారిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
సామాజిక కార్యకర్త నరేష్ దండు మాట్లాడుతూ, "చెత్త రాజకీయాలే తప్ప, శుభ్రత మాత్రం కనిపించడం లేదు" అని పేర్కొన్నారు.

**అసంపూర్ణ శుభ్రత – చెత్త కుప్పల సమస్య**
ముఖ్య రహదారుల్లో కొంత శుభ్రత కనిపించినా, కాలనీలలో మాత్రం చెత్తకుప్పలు నిత్య దర్శనమైపోతున్నాయని తెలిపారు. కేవలం షాపుల ముందు, హోటళ్ల ముందు మాత్రమే కొంత శుభ్రం ఉంటుంది కానీ, కాలనీల గల్లీల్లో చెత్త తొలగింపు అనేది చాలా అరుదుగా జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎంత ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు లేదని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని నరేష్ దండు తెలిపారు. "పౌరసేవలు అందించడంలో ఈ అంతరాయాలు ఉన్నప్పటికీ, మున్సిపల్ పన్నులు, ఇతర రుసుములు వసూల్ చేయడంలో మాత్రం అధికారులు ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు" అని వ్యాఖ్యానించారు.

**విద్యుత్, నీటి సమస్యలు – ప్రజలకు అనేక ఇబ్బందులులి**
వీధిదీపాలు సరిగ్గా లేకపోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కలుషితమైన నీరు వంటి సమస్యలు ఇక్కడ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని నరేష్ దండు వివరించారు. "వీధిదీపాలు నెలల తరబడి పని చేయకపోవడం, విద్యుత్ అంతరాయాలు, నీటిలో కలుషిత పదార్థాలు ఉన్నత స్థాయికి చేరడం ప్రజలకు అనారోగ్య సమస్యలను కలిగిస్తోంది" అని అన్నారు.



నరేష్ దండు

**రాజకీయ నాయకుల పాత్ర**
బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు ప్రస్తుత ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ప్రజా సేవగుణం ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించడానికి సమయం లేనట్టుగా కనిపిస్తోందని నరేష్ దండు పేర్కొన్నారు.

**ముందు ప్రజలకు సేవలు –తర్వాత రాజకీయాలు**
"ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు నిద్రలేచి, ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతిదిన సమస్యలకు పరిష్కారం చూపించాలి. బడంగ్‌పేట్ అభివృద్ధి చెందాలంటే ముందుగా శుభ్రత, మౌలిక వసతుల ఏర్పాటే ముఖ్యమైనది" అని నరేష్ దండు పిలుపునిచ్చారు.
జవాబు రాజకీయ నేతల చేతుల్లోనే ఉంది కానీ, ప్రశ్నించే హక్కు ప్రజలదే!

## మాతృభాష మాధుర్యం

అమృతం రుచికన్న అమ్మక్షీరం కన్న
పుట్ట తేనే కన్న జున్ను పాల కన్న
పనస తొనల కన్న పంచదారల కన్న
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష

జాజి మల్లెల కన్న జిలేబీల కన్న
సీతాకోకచిలుక కన్న సీతాఫలం కన్న
చామంతులకన్న చంద్రుని వెన్నెలకన్న
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష

క్షరము పొందనట్టి అక్షరంబులు గల
అర్థవంతమైన పదంబులు గల
భావపుష్టి కలుగు వాక్యంబులు గల
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష

హావభావాలతో అలరింప జేసేది
నవరసాలతో నాట్యమాడించేది
మధుర గీతాలతో మురిపింపజేసేది
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష

ముద్దుభాష తోడ ముచ్చట గొలిపేది
లలిత భావములతో లాలిపాడించేది
మధుర భావాలతో మరిపింపజేసేది
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష

పరుల భాష కన్న పావనంబైనది
గత చరిత్ర ఎంతో ఘననీయమైనది
దేశభాషలందు దేదీప్యమయినది
మధురమైన భాష నా మాతృ భాష
మధురమైన భాష నా తెలుగు భాష



డా"జోగు కృష్ణయ్య
రంగారెడ్డి జిల్లా

## నర్సరీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు



**ఊరుకొండ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఊరుకొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నర్సరీలను సందర్శించి మొక్కల జర్మినేషన్ మరియు వాటరింగ్ వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. నాటిన ప్రతి విత్తనం మొలకెత్తే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. రాంరెడ్డిపల్లి గ్రామంలో గతంలో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ముచ్చర్లపల్లి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అన్ని రికార్డులను అప్డేట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ముచ్చర్లపల్లి డీఏఐఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా మహిళా సంఘాలు సభ్యులు ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్స్ తయారు యూనిట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు




**కల్వకుర్తి, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 33వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి.

**బ్రహ్మోత్సవాల ప్రణాళిక:**
ఫిబ్రవరి 23: గణపతి పూజతో ప్రారంభం. భగవద్గీత మరియు విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహణ. సాయంత్రం స్వామి వారికి ఎదురు కోళ్లు. ఫిబ్రవరి 24: శివానంద స్వామి ప్రవచనాలు. సాయంత్రం స్వామి వారి కళ్యాణం. ఫిబ్రవరి 25: హనుమాన్ చాలీసా పఠనం. సాయంత్రం స్వామి వారి గరుడ వాహనసేవ. ఈ విషయాలను దేవాలయ ఫౌండర్ చైర్మన్ కల్వ మనోహర్ వెల్లడించారు.

## శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్, ఫిబ్రవరి 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేశంపేట్ మండల కేంద్రంలో శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన అంతరాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శనను తిలకించారు.అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కేశంపేట్ మండలం మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ముఖ్య నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు....

## ఖైదీలకు కుంభమేళా పుణ్యస్నానాలు

**- యూపీ ప్రభుత్వం నిర్ణయం**



**లక్నో, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యూపీ ప్రభుత్వం రాష్ట్రంలోని 75 జైళ్లలో ఉన్న 90,000 మంది ఖైదీలకు కుంభమేళా పుణ్యస్నానం చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం నుంచి పవిత్ర జలాలను ట్యాంకర్ల ద్వారా రాష్ట్రంలోని జైళ్లకు తరలించి, అక్కడి నీటి ట్యాంకుల్లో కలపనున్నారు. ఈ పుణ్యస్నానం ద్వారా ఖైదీలు పాపవిముక్తులై, సాధారణ జీవితం వైపు అడుగులు వేయగలరని ప్రభుత్వం భావిస్తోంది.

## మైనర్ల వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**- ఎస్పీ వైభవ్ రంగనాథ్ హెచ్చరిక**



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ల వాహనాలు నడిపితే, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు తదితర సమస్యలపై అన్ని పోలీస్ స్టేషన్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ వైభవ్ రంగనాథ్ వివరించారు.

## హరీష్ రావును కలిసిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు బిఆర్ఎస్ నేతలు



**వెల్దండ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు వెల్దండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా, హరీష్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, చల్ల మధుసూదన్ రెడ్డి, జోగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నుంచి పల్లెచెల్క తండ వరకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, తిరిగి బిటి రోడ్డు వేయాలని మరియు హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీలో పల్లెచెల్క తండాకు చెందిన రైతులు భూములు కోల్పోయారని, పల్లెచెల్క తండాకు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మాణం చేపించగలరని ఎమ్మెల్యేకు తండావాసులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల సంపత్ తో కలిసి వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో యాచారం మండలం సీపీఎం మండల కార్యదర్శి అలంపల్లి నరసిహం, మేడిపల్లి మాజీ ఎంపీటీసీ ముంత జంగయ్య, కాంగ్రెస్ నాయకులు దెంది మధుకర్ రెడ్డి, కడ్తాల్ మండలం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు విస్లావత్ శ్రీను నాయక్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, పల్లెచెల్క తండ మాజీ ఉప సర్పంచ్ సీతారాం, మాజీ వార్డు సభ్యులు బిమ్లాల్, మోతీలాల్, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరీ రవీందర్ గుప్త, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎంగా ఆర్యవైశ్య ముద్దుబిడ్ రేఖ గుప్తా

**- హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజు గుప్త**



**మర్రిగూడ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలో ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా పేరు ప్రకటించడం పట్ల తెలంగాణ ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజు గుప్త విలేకరులతో మాట్లాడుతూ, హర్షం వ్యక్తం చేశారు. మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళా ముఖ్యమంత్రులు లేకపోవడంతో ఢిల్లీలో రేఖ గుప్త పేరును ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము. రేఖ గుప్త ఆర్యవైశ్య ముద్దుబిడ్డగా, ప్రజాసేవలోనూ, రాజకీయాల్లోనూ అద్భుతమైన ప్రతిభను చూపించారు" అని ఆయన తెలిపారు. "మహిళా సీఎంగా రేఖ గుప్తకు బిజెపి ప్రభుత్వం పట్టం కట్టడం పట్ల బిజెపి ప్రభుత్వానికి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాము" అని బూరుగు నాగరాజు గుప్త అన్నారు.

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## తెలంగాణ పదాన్ని ఉపయోగించుకుని కేసీఆర్ కుటుంబం పదేళ్ల దోపిడీ



**కొత్తపేట, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మరియు మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తెలంగాణ పదాన్ని ఉపయోగించుకుని కేసీఆర్ కుటుంబం పదేళ్లుగా రాష్ట్రాన్ని దోపిడీ చేసిందని పేర్కొన్నారు. కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు సిలువేరు యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటుకు ఎంతోమంది అమరుల త్యాగం ఉందని, కానీ బీఆర్ఎస్ పాలనలో అమరవీరుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసిన సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని, యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 'తెలంగాణ పదాన్ని ఉపయోగించి కేసీఆర్ కుటుంబం రాజకీయంగా ఎదిగింది కానీ, అమరవీరుల కుటుంబాలకు చేసిందే లేదు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, తెలంగాణ కోసం పోరాడిన గద్దర్, పాశం యాదగిరి, జయరాజ్ వంటి ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వ స్థలం మరియు ఆర్థిక సహాయం అందించబడింది. మిగతా ఉద్యమకారులను కూడా దశలవారిగా సహాయం అందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నాం" అని మధుయాష్కీ గౌడ్ అన్నారు. "2009లో తెలంగాణ ఏర్పాటు ప్రకటన వెలువడిన అనంతరం ఆంధ్ర ప్రాంత నాయకుల వ్యతిరేకతతో తెలంగాణ ఏర్పాటు ఆలస్యం అవుతుందన్న ఆవేదన విద్యార్థులు, యువకులలో ఏర్పడింది. ఈ క్రమంలోనే సిరిపురం యాదయ్య వంటి వారు ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. ఆత్మబలిదానాలను వివరించి, తెలంగాణ ఏర్పాటు చేయాలని సోనియా గాంధీకి వాదన వినిపించాము. సోనియా గాంధీ వారి సదుద్దేశంతో, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు" అని మధుయాష్కీ గౌడ్ వివరించారు.

## మదర్సా ఇస్లామీయ ఉర్దూ ఘూరు ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**చారకొండ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు కాజా మైనుద్దీన్ కృషితో మదర్సా ఇస్లామీయ ఉర్దూ ఘూరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ పిలుపుమేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అడ్డుగా ఉంటుంది. గ్రామంలోని కబ్రా స్తాన్ కంపౌండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాను" అని హామీ ఇచ్చారు. అదేవిధంగా, మజీద్ వద్ద హైమాక్స్ లైట్లు మరియు కబ్రా స్తాన్ కోసం హైమాక్స్ లైట్లు మంజూరు చేస్తానని తెలిపారు. జూపల్లి మైనార్టీ నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా మైనుద్దీన్, ఎండి నిరంజన్, ఖాదర్ గౌస్, సిరాజ్, రియాజ్, ఖలీద్ అహ్మద్, కాజా భయ్యా, సోయల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం అభివృద్ధి దారి

**– ద్యాపనిఖిల్ రెడ్డి**



**ఊరుకొండ, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఊరుకొండ మండల కేంద్రంలోని క్రీడాకారులకు అభివృద్ధి పథంలో నడవాలంటే ఆర్థిక సాయం అవసరమని, క్రీడలను ప్రోత్సహించడం లక్ష్యంగా ముందుకు వెళ్తామని మాదారం మాజీ సర్పంచ్ ద్యాపనిఖిల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా స్థాయికి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు సొంత నిధులతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా, విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి, ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, వారి భవిష్యత్తు బంగారు మాయం చేయాలని ఆయన సూచించారు. క్రీడలకు ఉన్న ప్రాధాన్యత ఇతర వాటికి కలిపి ఉండదు. నేటి యువతీ యువకులు క్రీడల్లో రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి. తమ జీవితాలను ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ముందుకు వెళ్లాలి" అని ద్యాపనిఖిల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మాక్యాల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, పార్టీ నాయకులు రవి వాల్మీకి, కంఠం రాములు, భాస్కర్, ధార రాజు, దయాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని బహుజన రిపబ్లిక్ ఆన్ సోషలిస్ట్ పార్టీ వినతి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన రిపబ్లిక్ ఆన్ సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్పి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి నారిగే నరేందర్ మాట్లాడుతూ, "గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన పరికరాలు అందుబాటులో లేకపోవడం మరియు సిబ్బంది లేమి కారణంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. ఈ కారణంగా పేద ప్రజలు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు" అని తెలిపారు. నారిగే నరేందర్ మాట్లాడుతూ, "నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో వైద్యానికి



సంబంధించిన పరికరాలు లేకపోవడం వల్ల పేద ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. దూర ప్రాంతాల పేషెంట్లను హైదరాబాద్‌కి రిఫర్ చేయడం వల్ల వారికి హైదరాబాద్ వెళ్లడానికి ఛార్జీలకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం అనివార్యం" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరాల వెంకటయ్య, జిల్లా ఇన్చార్జి కల్మూరు శేఖర్, వాసుదేవ్ (ఓయూ లెక్చరర్), ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**అచ్చంపేట, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలో ఈరోజు యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లన్న అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో యువనాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, కొత్త రక్తాన్ని కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్నారని ప్రశంసించారు. వంశీకృష్ణ అడుగుజాడల్లో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీని అచ్చంపేట నియోజకవర్గంలో బలంగా యువ రక్తంతో నింపాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ పైన ఉందని పేర్కొన్నారు. మల్లన్న, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, యువజన కాంగ్రెస్ పైన మరింత బాధ్యత ఉందని చెప్పారు. యువజన కాంగ్రెస్ చాలా కీలకమని, క్రియాశీలకంగా సమర్థంగా యూత్ కాంగ్రెస్‌లో పాల్గొనేవారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆయన,




ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ఉపయోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి పనిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. ముఖ్యంగా యువజన కాంగ్రెస్‌లో ప్రతి ఊరిలో ఒక వ్యక్తి సోషల్ మీడియాకి ఉండాలని, ఎక్కడ నిలుస్తా పడకుండా యూత్ కాంగ్రెస్ అన్నింటిలోనూ ముందు ఉండి పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, యువ నాయకుడు వేల్టూరి రేనయ్య, తాలుక వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, అన్ని మండలాల యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, కమిటీ సభ్యులు, తాలూకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**– రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈరోజు జాతీయ ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపు చేయాలని ఆదేశించారు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. మహబూబ్ నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం 2013లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఈ చట్టం ఆకలి చావులను నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఈ చట్టం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్య, వైద్యము, వ్యవసాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత




నిత్యవసర సరుకులు అందించడం జరుగుతోందని, ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు నెలనెలా బియ్యం సక్రమంగా అందాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి, భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేసి, పౌష్టికాహారంతో పాటు వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో సెక్యూరిటీ ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు ఏర్పాటు చేసి, ఆహార భద్రత చట్టంపై ప్రజలకు అవగాహన పెంచాలని గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని మాచారం నుండి క్షేత్రస్థాయిలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు కమిషన్ సభ్యులు, అధికారులు కలిసి ప్రభుత్వ చౌకధార దుకాణాలలో ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం-2ను పరిశీలించి ఆహార నాణ్యతను తనిఖీ చేశారు.
భూత్పూర్ మండలం తాటికొండ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో సమస్యలపై చర్చించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు ప్రత్యేకమైన ఆహారం అందించాలని ఆదేశించారు. అంగన్వాడి మరియు వసతి గృహాల్లో గుడ్లు సరఫరా చేసే కాంటాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వసతి గృహాల్లో సరఫరా చేస్తున్న కూరగాయలు నాణ్యంగా లేవని పేర్కొంటూ కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ షాపులలో సరఫరా చేసే పంచదార గత ఆరు సంవత్సరాలుగా %ూూ్% కార్డు లబ్ధిదారులకు అందించడం లేదని, ఈ సమస్యను పరిష్కరించి బియ్యంతో పాటు కేజీ పంచదార మరియు మిర్చి అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే



**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఒూష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఎం రేవంత్‌రెడ్డి నా దేవుడు

### పూజ గదిలో రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టుకున్న కుమారి ఆంటీ... వీడియో వైరల్



**హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుమారి ఆంటీ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. తన ఇంట్లోని పూజ గదిలో సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకున్న ఆమె.. ప్రతి రోజూ దేవుళ్లతో పాటు నిత్యం హారతులిస్తూ రేవంత్ రెడ్డికి కూడా పూజలు చేస్తున్నారు. ఈ రోజు తాను ఫుడ్ స్టాల్ నడిపిస్తున్నానంటే అందుకు కారణం సీఎం అని, ఆయన తనకు దేవుడితో సమానం అని అందుకే పూజలు చేస్తుంటానని చెప్పుకొచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సీఎంపై ప్రత్యేక అభిమానం హైదరాబాద్ మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలో కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ నడుపుతున్నారు. ఆమె ఫుడ్ స్టాల్‌లో తక్కువ ధరకే ఫుడ్ దొరుకుతుందని, టేస్టీగా ఉంటుందని కొందరు గతంలో సోషల్ మీడియాలో ఆమె వీడియోలో షేర్ చేశారు. ఆ వీడియోలు కాస్త వైరల్ గా మారడంతో కుమారి ఆంటీ సెలబ్రేటీగా మారారు. అయితే, పోలీసులు కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ తొలగించేందుకు ప్రయత్నించారు. కానీ, సీఎం రేవంత్ స్పందించి తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కుమారీ ఆంటీ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రత్యేక అభిమానాన్ని పెంచుకుంది.

## హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

**-భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా**
**-విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు**



**హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. పార్కులు, చెరువులు, ప్రభుత్వ స్థలాను కబ్జా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన బాధితులపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని, సీఎం స్పందించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు తమకు హైడ్రా చేసిన మేలును, కబ్జాదారులు వేధిస్తున్న వివరాలను పలువురు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యనగర్, కోహెడ, అమీన్‌పూర్, నాగిరెడ్డి చెరువు, ముత్తంగి, బడంగ్ పేట్ తదితర ప్రాంతాల్లో హైడ్రా వల్ల లబ్ధిపొందిన వారు పాల్గొన్నారు.